లలితాదేవిగా అమ్మవారి దర్శనం

దేవీశరన్నవ రాత్రి ఉత్సవాలు ముషీరాబాద్, అంబర్‌పేట నియోజక వర్గాల పరిధిలో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో నాల్గవ రోజైన ఆదివారం ఆలయాలు, మండపాల్లోని దుర్గామాతను లలితాదేవి, అన్నపూర్ణాదేవిలుగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. - ముషీరాబాద్, అంబర్‌పేట జోన్ల బృందం


కనకాల కట్టమైసమ్మ ఆలయంలో అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు


జైస్వాల్‌గార్డెన్‌లోని మైసమ్మ ఆలయంలో అన్నపూర్ణదేవిగా..


చిక్కడపల్లిలో నేతాజీ యూత్ అసోసియేషన్ మండపంలో పూజల్లో పాల్గొన్న వేంకటేశ్వరస్వామి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ రామాంజనేయులు, మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్ తదితరులు


గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ కాలనీలోని మైసమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్ గౌడ్


కవాడిగూడ గండిమైసమ్మ ఆలయంలో వద్ద అన్నదానం చేస్తున్న బీఆర్ఎస్ గ్రేటర్ సీనియర్ నాయకులు ఎంనాగేష్ ముదిరాజ్, నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎం.విజయ్‌కుమార్


కాచిగూడ చప్పల్‌బజార్‌లో అమ్మవారి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న మాజీ ఎంపీ వి.హనుమంతరావు, జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు నాయకులు వినోద్‌యాదవ్, లక్ష్మణ్‌యాదవ్, శ్రీకాంత్ తదితరులు


ముషీరాబాద్ మహాకాళి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ ఎడ్ల భాగ్యలక్ష్మి హరిబాబు యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ ఎయిర్‌టెల్ రాజు, బీఆర్ఎస్ నాయకులు వరుణ్, అభినందన్‌యాదవ్, సాయి తదితరులు


దుర్గామాతకు పూజలు నిర్వహించిన ముషీరాబాద్ గౌరీ శంకర ఆలయ కమిటీ చైర్మన్ పి. శ్రీధర్‌చారి, బీఆర్ఎస్ మీడియా సెల్ ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, కాంగ్రెస్ ముషీరాబాద్ బి.బ్లాక్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ తదితరులు


ముషీరాబాద్ గంగపుత్ర కాలనీలో అమ్మవారికి పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు పూసగోరక్‌నాథ్, మహేష్ తదితరులు


బతుకమ్మకుంటలోని మైసమ్మ గుడిలో అమ్మవారిని ఆదివారం లలితాదేవిగా అలంకరించి పూజలు చేశారు. పూజల్లో ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల శివకుమార్, యశోద ఆస్పత్రి వైద్యులు డాక్టర్ రాంపల్లి ప్రభులింగం, డాక్టర్ ప్రేమ్‌కుమార్, డాక్టర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు


రాంనగర్‌లో జై దుర్గాభవానీ యూత్ అసోసియేషన్ మండపంలో అమ్మవారికి పూజలు చేస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు నాగులు యాదవ్ తదితరులు


బర్కత్‌పుర భూమన్నగల్లీలోని సూర్యభగవాన్ ఆలయం వద్ద ఆదివారం అన్నదానం నిర్వహిస్తున్న కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్ తదితరులు


గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్‌లోని మైసమ్మ గుడిలో పూజలు చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్. పాల్గొన్న నాయకులు రమేష్‌గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, ప్రసన్నాంజనేయులు, యాదవరెడ్డి, రామాగౌడ్, మధుసూధనాచారి, సత్యనారాయణ


గోల్నాక డివిజన్ గంగానగర్‌లోని మహాకాళి, బంగారు మైసమ్మ ఆలయాలలో వివిధ రూపాల్లో దర్శనమిస్తున్న అమ్మవార్లు

ముషీరాబాద్ మహాకాళి ఆలయ ప్రాంగణంలో దుర్గామాతను లలితాదేవి అలంకరణలో ముస్తాబు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు శివముదిరాజ్, వై.శ్రీనివాస్‌రావు, భిక్షపతి యాదవ్ తదితరులు





గోల్నాక జైస్వాల్‌గార్డెన్ కాలనీలో మైసమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం


కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఆహ్వానపత్రం అందజేస్తున్న అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు

దసరా సమ్మేళనానికి మంత్రి కిషన్‌రెడ్డికి ఆహ్వానం

నల్లకుంట, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అంబర్‌పేట మహాకాళి ఆలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా సమ్మేళనానికి రావాలని కోరుతూ అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు ఆదివారం కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో దేవస్థాన సేవా సమితి చైర్మన్ కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, ముఖ్య సలహాదారులు పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, గడ్డం లక్ష్మణ్‌గౌడ్, అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, ప్రతినిధులు రంగంపల్లి రాజు, పంజాల గిరిధర్‌గౌడ్, బింది మల్లికార్జున్‌గౌడ్, దోంకొండ కిషోర్, కంచె చంద్రశేఖర్, చింతల శ్రీనివాస్ ముదిరాజ్ ఉన్నారు.

9న గాంధీనగర్ డివిజన్ బతుకమ్మ సంబురాలు


సమావేశంలో మాట్లాడుతున్న రత్నసాయిచంద్

చిక్కడపల్లి, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా ఈనెల 9న గాంధీ నగర్ డివిజన్‌లో బతుకమ్మ సంబురాలను కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించ నున్నట్లు బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రత్నసాయిచంద్ తెలిపారు. గాంధీనగర్ బతుకమ్మ సంబురాల కార్యనిర్వహణ సమావేశం ఆదివారం కార్పొరేటర్ కార్యాలయంలో నిర్వహించారు. 9వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు గాంధీనగర్ డివిజన్‌లోని ఆంధ్రకేఫ్ చౌరస్తాలో బతుకమ్మ సంబురాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వేడుకలకు గాంధీనగర్ డివిజన్‌తోపాటు ముషీరాబాద్ నియోజక వర్గంలోని మహిళలందరికీ స్వాగతం పలుకుతున్నామన్నారు. సమావేశంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, మహిళా మోర్చా నాయకురాలు విజయలక్ష్మి, సీనియర్ నాయకులు శ్రీకాంత్, దామోదర్, ఉమేష్, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

9న బ్రహ్మకుమారీస్ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు


కార్యక్రమాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న జయశ్రీ తదితరులు

చిక్కడపల్లి, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా చిక్కడపల్లి బ్రహ్మకుమారీస్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్రం హెడ్ జయశ్రీ మాట్లాడుతూ, ఈనెల 9వ తేదీన త్యాగరాయగానసభలో ముగ్గురు దేవతలు లక్ష్మి, సరస్వతి, దుర్గాదేవిల చైత న్య ప్రతిష్ఠాపన చేసి తర్వాత నృత్యసంగీత ప్రదర్శనలు, బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. బ్రహ్మకుమారి సభ్యులు శక్తిస్వరూపం వివరాలు తెలుపుతారని, ప్రముఖుల ప్రసంగాలు ఉంటాయని జయశ్రీ చెప్పారు. ఈ సందర్భంగా ఆమె రష్మిత తదితరులతో కలిసి కార్యక్రమాల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

కష్టకాలంలో కాంగ్రెస్‌కు అండగా నిలిచిన అంజన్న

● బిహార్ మాజీ మంత్రి తేజ్‌ప్రతాప్‌యాదవ్


తేజ్‌ప్రతాప్ యాదవ్‌ను సత్కరిస్తున్న అంజన్‌కుమార్‌యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, అరవింద్‌కుమార్ యాదవ్

రాంనగర్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : బిహార్ రాష్ట్ర మాజీ మంత్రి, లాలు ప్రసాద్ యాదవ్ తనయుడు తేజ్‌ప్రతాప్ యాదవ్‌కు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం న్యూఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తేజ్‌ప్రతాప్‌యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడంలో రేవంత్‌రెడ్డి చేసిన కృషిలో అంజన్ కుమార్‌యాదవ్ కుటుంబ సభ్యుల పాత్ర ఎంతో ఉందన్నారు. కష్టకాలంలో పార్టీకి అంగా ఉన్న వారిలో అంజన్‌కుమార్ యాదవ్ ఒకరని అన్నారు. అంజన్‌కుమార్ తనయుడు అనిల్ కుమార్‌యాదవ్ పార్టీకి అందించిన సేవల నేపథ్యంలో ఆయన కు రాజ్యసభ సభ్యత్వం కల్పించిందన్నారు. యాదవ సంఘం అంతా సంఘటితంగా ఉండి జనాభాకు రావాల్సిన వాటాను పొందాలన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్ యాదవ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎం. అరవింద్‌యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బొడ్రాయి పక్కన స్థలంలోని ఆక్రమణలను తొలగించండి

నల్లకుంట, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట ప్రధాన రహదారి పక్కన ఉన్న బొడ్రాయి (పోతలింగన్న) దేవాలయాన్ని పునర్ నిర్మించడానికి వీలుగా సమీపంలోని ఆక్రమణలను తొలగించాలని జీహెచ్ఎంసీ డీఎంసీ మారుతి దివాకర్‌కు అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి వినతి ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆదివారం బొడ్రాయి పునర్ నిర్మాణ కమిటీ చైర్మన్ చింతల శ్రీనివాస్ ముదిరాజ్, సమితి అధ్యక్షుడు శంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్ గౌడ్, ప్రతినిధి దడిగె జగన్‌యాదవ్, పంజాల మహేందర్‌గౌడ్, జల్లి శ్రీమంత్‌గిరి, పి.రామ్మోహన్ విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం బొడ్రాయి పక్కన షాపులు నిర్వహిస్తున్న వారిని జీహెచ్ఎంసీ ఉన్నతా ధికారులు ఖాళీ చేయించి, అక్కడ త్వరలో బొడ్రాయి(పోతలింగన్న) ఆలయాన్ని పునర్ నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు కోరారు.



గజల్ పుస్తకాలను ఆవిష్కరిస్తున్న టి.జనార్దన్, విజయలక్ష్మి, ఎం.నరసింహప్ప తదితరులు

ఎన్టీఆర్ హయాంలోనే తెలుగు కవులకు, భాషా సాహిత్యానికి వెలుగు

రాంనగర్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ హయాంలోనే తెలుగు కవులకు, భాషా సాహిత్యానికి వెలుగు వచ్చిందని ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, టీడీపీ నాయకుడు టి. జనార్ధన్ అన్నారు. తెలుగు భాషా సాహిత్యాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విశ్వపుత్రిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీజీఎఫ్ జాతీయ మూడవ వార్షికోత్సవం, గజల్ పురస్కా రాల ప్రదాన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జనార్ధన్ గజల్ పుస్తకాలను ఆవిష్కరించి మాట్లాడారు. తెలుగు భాష పేరుతో ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేసిన మహానేత ఎన్టీఆర్ అని, ఆయన అడుగు జాడల్లో తెలుగు జాతి కవులు, కళాకారులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలుగు గజల్లను విశ్వ వ్యాప్తం చేయాలన్న లక్ష్యంతో విశ్వపుత్రిక ఫౌండేషన్ స్థాపించామని అధ్యక్షురాలు డాక్టర్ పి.విజయలక్ష్మి అన్నారు. బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్, ఇన్‌కామ్ టాక్స్ రిటైర్డ్ చీఫ్ కమిషనర్ ఎం.నరసింహప్ప, గోరేటి వెంకన్న, ఇన్‌కామ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్ లవాడియా, సీనియర్ జర్నలిస్ట్ భగీరథ, సినీ జర్నలిస్ట్ ప్రభు, టి. రామసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహిళా అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం

● కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



అంబర్‌పేట నియోజకవర్గ మహిళా చైతన్య సదస్సులో మాట్లాడుతున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

గోల్నాక, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం మహిళల వికాసం, అభ్యున్నతి కోసం ఎంతో ప్రాధాన్యమిచ్చి పని చేస్తున్నదని కేంద్ర ఉక్కు, గనుల శాఖమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ, ఉపాధి పథకాలను ప్రవేశపెట్టిందని, మహిళలు వాటన్నింటినీ సద్వినియోగం చేసుకుని ప్రగతి బాటలో పయనించాలని ఆయన సూచించారు. ఆదివారం గోల్నాక డివిజన్ గోవిందనగర్‌లోని ఎస్కే ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన అంబర్‌పేట నియోజకవర్గ మహిళాచైతన్య సదస్సులో కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళా పొదుపు సంఘాల సభ్యుల జీవనోపాధి కోసం ప్రభుత్వం రుణ సౌకర్యం కల్పిస్తోందని, సంఘంలోని పది మంది మహిళలకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున రుణం ఇస్తోందన్నారు. ఇదే కాకుండా వ్యక్తిగతంగా రూ.5 లక్షల చొప్పున లోన్ అందించి వారికి అవసరమైన ఉపాధి చేసుకోవడానికి వీలు కల్పిస్తోందన్నారు. వివిధ శాఖల అధికారులతో సంప్రదిస్తే వారు మీకు పూర్తి వివరాలు వివరిస్తారని, అందుకే ఈ రోజు అధికారులతో కలిసి సదస్సు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ముద్ర లోన్స్ కూడా అందజేయన్నామన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న మహిళల సంక్షేమ పథకాలను ఆయన ఈ సందర్భంగా వివరించారు. మహిళలు తమకు కావ్సిన విషయాలపై అధికారులను సంప్రదిస్తే వారు వివరిస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందని మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు.

9న అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో బతుకమ్మ సంబురాలు

ఈనెల 9వతేదీన అంబర్‌పేట జీహెచ్ఎంసీ గ్రౌండ్ పెద్దఎత్తు బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తామని, మహిళలు భారీ సంఖ్యలో తరలి రావాలని కిషన్‌రెడ్డి కోరారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి ప్రతియేటా అంబర్‌పేట గ్రౌండ్‌లో బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహిస్తూ వస్తున్నానని, ఎంపీ అయ్యి కేంద్ర మంత్రి అయ్యాక కూడా ఆ ఆనవాయితీని కొనసాగిస్తూ బతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి సి. కృష్ణాయాదవ్, కార్పొరేటర్లు కన్నె ఉమారమేష్ యాదవ్, వై.అమృత, బీజేపీనాయకులు ఎక్కాల నందు, ఏడెల్లి అజయ్‌కుమార్, మూల రవీందర్‌గౌడ్, కేసరి నర్సింగ్‌రావుయాదవ్, మరికంటి కృష్ణంరాజు, కెంచె చంద్రశేఖర్, కె.రాంచందర్, దామోదర్‌నాయుడు, ఎస్. రాజేష్, ఆర్‌పీ ఎల్ రమేష్, కె. రవీందర్‌కుమార్, బద్రీ, బి.ఈశ్వర్‌రావు, జి.వంశీకృష్ణ, ఎస్.శ్రీధర్‌గౌడ్. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కులగణనపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

బీసీ సం క్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్


సమావేశంలో అభివాదం చేస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, బాలరాజ్‌గౌడ్, కుందారం గణేషాచారి తదితరులు

బర్కత్‌పుర, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అధికా రంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి కుల గణనపై చిత్తశుద్ధి లేదని బీసీ సం క్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేశాచారి అధ్యక్షతన బీసీ సంఘాల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కులగణనపై జీఓ 26, జీఓ 199లను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయడమే కాక రూ.150 కోట్లను కేటాయించిందన్నారు. బీసీ కమిషన్ ఏర్పాటై నెల రోజులు గడిచినా ఇంత వరకు కులగణన చేయలేదని, కనీసం కులగణనకు సంబంధించిన గైడ్‌లైన్స్‌ను కూడా విడుదల చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కుల గణనపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని, లేకపోతే బీసీల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. సమావేశంలో బీసీ సంఘాల నేతలు బాలగొని బాల్‌రాజ్‌గౌడ్, అయిలి వెంకన్నగౌడ్, రాంచందర్, కె.శ్రీనివాస్, ఎంఎస్ నరహరి, బాలకృష్ణ పాల్గొన్నారు.

యువకుడిపై పోక్సో కేసు నమోదు

బంజారాహిల్స్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): వరుసకు సోదరి అయిన యువతి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. శ్రీనగర్‌కాలనీకి చెందిన యువతి నర్సింగ్ కోర్సు పూర్తి చేసి గృహిణిగా ఉంటుంది. ఈ నెల 2న వరుసకు సోదరుడైన అనిష్ యువతి ఇంటికి వచ్చాడు. ఆమెతో మాట్లాడుతూ అసభ్యంగా ప్రవర్తించడం మొదలుపెట్టాడు. యువతి నివారించడంతో అతడు అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఈ నెల 5న బాధితురాలు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

లేబర్ కోర్ట్ బార్ అసోసియేషన్ కార్యాలయంలో దుర్గాపూజ


దుర్గామాతకు పూజలు నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): లేబర్ కోర్టు బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా బతుకమ్మ ఉత్సవాలు కూడా జరిగాయి. ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్-1 అధ్యక్షుడు కోకా రాధాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లేబర్‌కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. రఘురామ్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి ఎం మధుసూదన్, ఉపాధ్యక్షుడు వై రంజిత్‌రెడ్డి, కోశాధికారి బి. కిరణ్‌కుమార్, ఎం. సుబ్రహ్మణ్యశాస్త్రి, సీనియర్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.


శంకరమఠంలో నిర్వహించిన బాల పూజలో పాల్గొన్న చిన్నారులు

భక్తిశ్రద్ధలతో బాలపూజ

నల్లకుంట, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : నల్లకుంట మెయిన్ రోడ్డులోని శంకరమఠం ప్రాంగణంలో ఆదివారం ఉదయం బాలపూజ నిర్వహించారు. శారదా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారు వివిధ అలంకరణలో దర్శనమిస్తున్న తరుణంలో ప్రతియేటా అమ్మవారి వివిధ వేషధారణలో చిన్నారులను అలంకరించి బాల పూజ నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.హరినాథ్‌రెడ్డి, దేవిరెడ్డి విజితారెడ్డి, సీహెచ్ మురళీకృష్ణ, భూదాన్ సాగర్ రెడ్డి, సీహెచ్ లలితాకుమారి, మాతా వాకర్స్ క్లబ్ ప్రతినిధులు బొమ్మిడి శ్రవణ్‌కుమార్, సురేష్, సంగీత పాల్గొన్నారు.


డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ సభ్యులు

ఫక్రుద్దీన్ గుట్టపై జియో డైవర్సిటీ డే

నార్సింగ్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ జియో డైవర్సిటీ డే సందర్భంగా డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ ఆధ్వర్యంలో జియో హెరిటేజ్ ట్రయల్, టాక్ ఆన్ జియో డైవర్సిటీని గచ్చిబౌలి ఫక్రుద్దీన్ గుట్టపై ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ వేదకుమార్ హాజరై మాట్లాడారు. దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్, ఇతర స్వచ్ఛంద సంస్థలతో కలిసి 2022 నుంచి అంతర్జాతీయ జియో డైవర్సిటీ డేను నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణలోని జియో హెరిటేజ్ సైట్లపై అవగాహన కల్పించేందుకు ఫక్రుద్దీన్ గుట్టను సందర్శించామని తెలిపారు. పాడవుల గుట్ట, భువనగిరి, దేవరకొండ, ఉండ్రుకొండ, బొమ్మలమ్మ గుట్టతో పాటు మరెన్నో రాతి కట్టడాలు, స్థలాలు, ప్రాంతాలను గుర్తించి, సంరక్షించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. అనంతరం మహేందర్‌రెడ్డి, జీఎస్ఐ డైరెక్టర్ జనరల్ వేణుగోపాల్‌రావు, రామోజు హరగోపాల్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎస్ ప్రసాద్, మహేందర్ రెడ్డి, పర్యాటక శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ వై.సుభాష్‌రెడ్డి, జనబ్ మహ్మద్ అఫ్జల్, ఇలియాస్‌ఖాన్, సేవ్‌నయాఖిల్లా, ధనుంజయ, నరహరి తదితరులు పాల్గొన్నారు.


పతకాలతో క్రీడాకారులు

ఫెన్సింగ్ విజేత హిందీ మహావిద్యాలయ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఉస్మానియా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల ఫెన్సింగ్ చాంపియన్‌షిప్‌లో హిందీ మహావిద్యాలయ (విద్యానగర్) ఓవరాల్ చాంపియన్ టైటిల్ కైవసం చేసుకుంది. రెండ్రోజుల పాటు హిందీ మహావిద్యాలయ ప్రాంగణంలో జరిగిన ఈ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈపీ మహిళల కేటగిరీలో షేక్ నజియా (హెచ్ఎంసీ), ఎం.నిహారిక (ఐఎంసీ), రిషిత (హెచ్ఎంసీ) తొలి మూడు స్థానాల్లో నిలిచి పతకాలు సాధించారు. ఫాయిల్ విభాగంలో జి.శిరీషా (హెచ్‌పీజీఎం), నిఖిత (హెచ్ఎంసీ), రోష్నీ సింగ్ (నిజాం కళాశాల) పతకాలు సాధించారు. విజేతలకు ఓయూ ఐసీటీ కార్యదర్శి ప్రొఫెసర్ రాజేష్ కుమార్ పతకాలు ప్రదానం చేశారు.

బతుకమ్మ సంబురాలు


అంబర్‌పేటలో సయోధ్య సంస్థ ఆధ్వర్యంలో హోం ఫర్ ఉమెన్ పేరుతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మాజీ కార్పొరేటర్లు కె.పద్మావతి డీపీరెడ్డి, కాలేరు పద్మ, సయోధ్య సంస్థ వ్యవస్థాపకులు మృధుల, సీపీఐ నాయకురాలు దేవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.
(రాంనగర్- ఆంధ్రజ్యోతి)


కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిరంజీవి, అధ్యాపకులు శ్రీనివాస్‌రావు, ప్రసాద రావు, గీతబాయి, రజనీ, బాలమణి, రామ్మోహన్, నర్సిరెడ్డి, అనిల్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మయ్య పాల్గొన్నారు.
(బర్కత్‌పుర, ఆంధ్రజ్యోతి)



తెలంగాణ సగర సంఘం ఆధ్వర్యంలో ..

కవాడిగూడ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ట్యాంక్‌బండ్ బతుకమ్మచౌక్‌లో తెలంగాణ సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. జంటనగరాలలో ఉన్న సగర కులానికి చెందిన మహిళలు రంగురంగుల బతుకమ్మలు తీసుకుచ్చి ఉత్సవాల్లో పాల్గొన్నారు. తెలంగాణ సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ మాట్లాడుతూ, సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేందుకు ఉత్సవాలను తమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు.